# సహజ పురుషార్థి యొక్క లక్షణాలు...... 11-4-83

సర్వ ఖజానాలతో సంపన్నం చేసేవారు, సహజ పురుషార్థి, సహజయోగి పిల్లలతో బాప్‌దాదా అన్నారు :-

బాప్‌దాదా తన స్నేహి, సహయోగి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. స్నేహం మరియు కలుసుకోవాలనే భావన ఈ రెండు శక్తుల ఆధారంగా నిరాకారి మరియు ఆకారి తండ్రిని మీ సమానంగా సాకార రూపంలోకి సాకార సృష్టిలోకి తీసుకురావడానికి నిమిత్తులు అవుతున్నారు. బాబాని కూడా పిల్లలు స్నేహం మరియు భావన యొక్క బంధనలో బంధించేశారు. ఇప్పుడు కూడా ఎక్కువమంది మాతలు ఉన్నారు. భగవంతుడిని కూడా బంధించినట్లుగా మాతల కొరకే చరిత్ర మరియు చిత్రాన్ని చూపించారు. ఏ వృక్షానికి బంధించారు? ఈ బేహద్ కల్పవృక్షానికి స్నేహం మరియు భావన అనే త్రాడుతో కల్పపూర్వం బంధించారు మరియు అదే ఇప్పుడు మరలా పునరావృత్తం అవుతుంది. బాప్‌దాదా అటువంటి పిల్లల స్నేహానికి బదులుగా ఏ త్రాళ్ళతో అయితే బందిస్తున్నారో ఆ స్నేహం మరియు భావన రెండు త్రాళ్ళకి హృదయసింహాసనం అనే పీటను కట్టి ఊయలగా చేసి పిల్లలకు ఇస్తున్నారు. ఈ కల్పవృక్షంలో పాత్రను అభినయించే మీరు సదా ఈ ఊయలలో ఊగుతూ ఉండండి అని. అందరికీ ఊయల లభించింది కదా! ఊయల పీట కదలటం లేదు కదా? స్నేహం మరియు భావన అనే త్రాళ్ళు సదా గట్టిగా ఉన్నాయి కదా! క్రిందకిమీదకి అవ్వటం లేదు కదా! ఊయల ఊపుతుంది, పైకి ఎగిరింపచేస్తుంది కానీ కొంచెం అయినా ఏ మాత్రం తేడా వచ్చినా క్రిందకి పడేస్తుంది కూడా. ఊయల అయితే బాప్‌దాదా అందరికీ ఇచ్చారు. మరయితే సదా ఊగుతూ ఉన్నారా? మాతలకు అయితే ఊగటం మరియు ఊపటం యొక్క అనుభవం ఉంటుంది కదా! ఏ విషయాలలో మీరు అనుభవీలో బాప్‌దాదా కూడా అవే విషయాలను చెప్తున్నారు. అనుభవం చేసుకున్న విషయాలు సహజంగా ఉంటాయా లేక కష్టంగా ఉంటాయా?

ఈనాటి ఈ సభ ఏ సభ? అందరు సహజ యోగులు, సహజ పురుషార్థులు, సహజ ప్రాప్తి స్వరూపులేనా లేక అప్పుడప్పుడు సహజ, అప్పుడప్పుడు కష్టయోగులా? సహజ పురుషార్థి అనగా వచ్చేటటువంటి పరిస్థితి హిమాలయ పర్వతం అంత పెద్దది అయినా కానీ ఎగిరేకళ ఆధారంగా సెకండులో దాటేవారు. దాటటం అంటే ఏదైనా అడ్డుగా ఉంటేనే కదా దాటటం అని అంటారు కదా! ఇలా సహజంగా దాటుతూ ఎగురుతూ వెళ్ళిపోతున్నారా లేక ఒకొక్కసారి పర్వతంపై దిగిపోతున్నారా, ఒకొక్కసారి నదిలో, ఒకొక్కసారి అడవిలో దిగిపోతున్నారు. ఆ తర్వాత ఏమంటున్నారు? విడిపించండి, రక్షించండి అంటున్నారు. ఇలా చేసేవారు కాదు కదా! మాతలు ఇప్పటికీ కూడా ప్రతి విషయానికి అదే పిలుపు పిలవటం లేదు కదా! భక్తి సంస్కారం సమాప్తి అయిపోయింది కదా! ద్రౌపది యొక్క పిలుపు ఇప్పుడు సమాప్తి అయిపోయిందా లేక ఇప్పుడు కూడా పిలుస్తున్నారా? ఇప్పుడైతే అధికారిగా అయిపోయారు కదా! పిలిచే సమయం సమాప్తి అయిపోయింది. సంగమయుగం ప్రాప్తి యొక్క సమయం కానీ పిలిచే సమయం కాదు. సహజ పురుషార్థి అనగా అన్నింటినీ దాటి అన్నింటినీ సహజంగా ప్రాప్తింపచేసుకునేవారు. సహజ పురుషార్థులు సదా వర్తమానం మరియు భవిష్య ప్రాలబ్దాన్ని పొందే అనుభవీగా ఉంటారు. స్థూల

Created by Universal Document Converter

నేత్రాల ద్వారా స్థూల వస్తువు ఎలా అయితే స్పష్టంగా కనిపిస్తుందో అదేవిధంగా బుద్ధి యొక్క అనుభవం అనే నేత్రం ద్వారా అంటే మూడవ దివ్యనేత్రం ద్వారా ప్రాలబ్ధం స్పష్టంగా కనిపిస్తుంది. సహజ పురుషార్ధీలు ప్రతి అడుగులో కోటానుకోట్ల కంటే ఎక్కువ సంపాదనను అనుభవం చేసుకుంటారు. ఈవిధంగా స్వయాన్ని సంగమయుగి సర్వ ఖజానాలతో సంపన్న ఆత్మగా అనుభవం చేసుకుంటారు. ఏ శక్తి ద్వారా, లేదా ఏ గుణ ఖజానాతో లేదా జ్ఞానం యొక్క ఏ పాయింట్ యొక్క ఖజానాతో, సంతోషంతో మరియు నషాతో ఎప్పుడూ ఖాళీగా ఉండరు. ఖాళీగా ఉండటం పడిపోవటానికి సాధనం. గుంటగా అయిపోతే ఆ గుంటలో పడిపోతారు. పడిపోయినప్పుడు కొద్దిగా బెణికినా కానీ అలజడి అయిపోతారు కదా! అదేవిధంగా ఇక్కడ కూడా బుద్ధి బెణుకుతుంది అప్పుడు సంకల్పాలు వంకర అయిపోతున్నాయి. శక్తిశాలిగా, సంపన్నంగా అవ్వడానికి బదులు బలహీనంగా మరియు ఖాళీగా అయిపోతున్నారు అంటే సంకల్పం బెణికింది కదా! ఇలా ఎందుకు చేస్తున్నారు అంటే మార్గమే వంకరగా ఉంది అంటున్నారు. మీరు వంకరగా లేరా? వంకరగా ఉన్న మార్గాన్నే నేరుగా చేశారు కదా! శక్తిఅవతారం దేని కొరకు? వంకరగా ఉన్న దానిని నేరుగా చేసేటందుకు. ఏమి కాంట్రాక్ట్ తీసుకున్నారు? ఈ హాల్‌ని కూడా వంకరగా ఉన్నదాన్ని నేరుగా చేశారు కనుకనే విశ్రాంతిగా కూర్చున్నారు కదా! అయితే ఈ హాల్ కాంట్రాక్టరుని అడగండి. అతను ఇది ఎత్తుపల్లాలుగా ఉందేంటి అని ఆలోచించారా? ఎత్తుపల్లంగా ఉన్నదానిని నేరుగా చేశారా లేక దాని గురించే ఆలోచిస్తూ ఉన్నారా? ఒకచోట రాళ్ళు వేశారు, ఒకచోట రాళ్ళను తీశారు, శ్రమించారు కదా! మరయితే స్వర్గాన్ని తయారుచేసే కాంట్రాక్టు మీ అందరిది కదా! వంకరగా ఉన్న దానిని నేరుగా చేయటమే మీ కాంట్రాక్టు కదా! ఇలా కాంట్రాక్టు తీసుకున్న వారు మార్గం వంకరగా ఉంది అని చెప్పకూడదు కదా! అకస్మాత్తుగా పడిపోవటం కూడా ధ్యాస యొక్క లోపం. సాకార రూపంలో (బ్రహ్మాబాబా) ఎవరైనా పడిపోయినప్పుడు ఏమి చేసేవారు? టోలీ ఇవ్వటం మానేసేవారు, ఎందుకని? ఇక ముందు కొరకు సదా ధ్యాస పెట్టుకుంటారని. టోలీ ఇచ్చేయటం పెద్ద విషయమేమీ కాదు, టోలీ ఉన్నదే పిల్లల కోసం కదా! కానీ ఇది కూడా స్నేహం. టోలీ ఇవ్వటం కూడా స్నేహమే, టోలీ ఇవ్వకపోవటం కూడా స్నేహమే. అయితే ఏమి ఆలోచించారు. అకస్మాత్తుగా పడిపోతారా? మార్గం వంకరగా ఉంది అని చెప్తారా? ఇప్పుడైతే ఈ పురుషార్ధ మార్గంలో ఇంత గుంపు ఎక్కడ తయారయ్యింది? ఇప్పుడైతే 9 లక్షల ప్రజలు కూడా తయారుకాలేదు. ఒక లక్షమందికే సంతోషపడిపోతున్నారు. పురుషార్ధం యొక్క మార్గం బేహద్ మార్గం. సహజ పురుషార్ధి అని ఎవరిని అంటారో అర్ధమైందా! బెణకకుండా ఉన్నవారు మరియు ఇతరుల కొరకు స్వయం పండా అయ్యి మార్గాన్ని సహజంగా దాటించేవారు తీవ్రపురుషార్ధులు. సహజ పురుషార్ధులు కేవలం ప్రేమలోనే ఉండరు, ప్రేమలో లీనమై ఉంటారు. అటువంటి లవలీన ఆత్మ సహజంగానే నలువైపుల తరంగాల నుండి, వాయుమండలం నుండి అతీతంగా ఉంటుంది. ఎందుకంటే లీనమవ్వటం అంటే బాబా సమానంగా శక్తిశాలిగా ఉండటం మరియు అన్ని విషయాల నుండి రక్షణగా ఉండటం. లీనమవ్వటం అంటే ఇమిడిపోవటం. ఇమడిపోవటం అంటే సమానంగా అవ్వటం. కనుక సమానత అనేది ఉన్నతోన్నత రక్షణ. మాయను రానివ్వని రక్షణ సాధనం. సహజ పురుషార్ధం అంటే ఏమిటో అర్ధమైందా! సహజ పురుషార్ధం అంటే సోమరితనం కాదు. కొందరు సోమరితనాన్ని కూడా సహజ పురుషార్ధంగా భావించి నడుస్తారు. వారు సదా సంపన్నంగా


Created by Universal Document Converter

ఉండరు. సోమరి పురుషార్థుల అన్నింటికంటే పెద్ద విశేషత ఏమిటంటే లోపల మనస్సు తినేస్తూ ఉంటుంది కానీ బయటకి పాడుతూ ఉంటారు. ఏమి పాడుతూ ఉంటారు? తమ మహిమ యొక్క పాటలు పాడుతూ ఉంటారు. కానీ సహజ పురుషార్థులు ప్రతి సమయం బాబా యొక్క తోడుని అనుభవం చేసుకుంటారు. అటువంటి సహజ పురుషార్థీలేనా? సహజ పురుషార్థి సదా సహజ యోగి జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. మరి ఏది ఇష్టం? సహజ పురుషార్థమా లేక కష్టమా? సహజ పురుషార్థమే ఇష్టం కదా? మనస్సుకి ఇష్టమైనది బాబా ఇస్తుంటే ఎందుకు తీసుకోవటం లేదు? వద్దనుకున్నా కానీ అయిపోతుంది అనే ఈ మాట మాస్టర్ సర్వశక్తివంతులది కాదు. అనుకునేది ఒకటి, కర్మ మరొకటి అయితే అటువంటి వారిని శివశక్తి అని అంటారా?

శివశక్తి అనగా అధికారి, ఆధీనులు కారు. కనుక ఈ మాటలు కూడా బ్రాహ్మణ భాష కాదు కదా! మీ బ్రాహ్మణ భాష మీకు తెలుసు కదా! సంగమయుగం యొక్క అనగా సహజ పురుషార్థం యొక్క సమయం చాలా గడిచిపోయింది ఇప్పుడు కొంచెం సమయం ఇక మిగిలి ఉంది. ఈ సమయంలోనైనా సమయం యొక్క వరదానం, తండ్రి యొక్క వరదానం ప్రాప్తింప చేసుకుని స్వయాన్ని సహజ పురుషార్థిగా తయారు చేసుకోవచ్చు. బ్రాహ్మణుల పరిభాష ఏమిటంటే కష్టాన్ని కూడా సహజంగా చేసుకునేవారు. బ్రాహ్మణుల ధర్మం మరియు కర్మ ఇదే. కనుక జన్మతో మరియు కర్మతో బ్రాహ్మణాత్మలు అంటే సహజ యోగులు, సహజ పురుషార్థులు. ఇప్పుడు ఇక్కడి నుండి ఏవిధంగా తయారై వెళ్తారు?

మధువనాన్ని పరివర్తన భూమి అని అంటారు కదా! కష్టం అనే మాటను ఈ తపోభూమిలో భస్మం చేసి వెళ్ళాలి మరియు సహజ పురుషార్థం యొక్క వరదానాన్ని తీసుకుని వెళ్ళాలి. పరివర్తన యొక్క పాత్రను అంటే దృఢ సంకల్పం యొక్క పాత్రను ధారణ చేసి వెళ్ళాలి అప్పుడే వరదానాన్ని ధారణ చేయగలరు. లేకపోతే వరదానం అయితే బాబా ఇచ్చారు కానీ మధువనంలోనే ఉండి పోయింది అని అంటారు. వరదానం వెంట రాలేదు అని అక్కడికి వెళ్ళి అంటారు. వరదాత యొక్క వరదానాన్ని యోగ్య పాత్రలో ఉండి తీసుకున్నారా? ఒకవేళ తీసుకోలేదు అంటే ఎక్కడ ఉంటుంది? ఎవరైతే ఇచ్చారో వారి దగ్గరే ఉండిపోయింది కదా! కనుక అలా చేయకూడదు. బాగా తెలివైనవారు అయిపోయారు. స్వయం యొక్క పొరపాటుగా భావించరు, బాబా ఇలా ఎందుకు చేశారో తెలియదు అంటారు. తమ బలహీనతలు అన్నింటినీ బాబాపై పెట్టేస్తారు. బాబా చేయాలనుకుంటే చేయగలరు కానీ చేయరు. బాబా దాతయా లేక తీసుకునేవారా? దాత కనుక ఇస్తారు కానీ తీసుకునేవారు తీసుకోవాలి కూడా కదా! లేక ఇచ్చేది కూడా బాబాయే మరియు తీసుకునేది కూడా బాబాయేనా? బాబా తీసుకుంటే మీరు నిండుగా ఎలా అవుతారు? అందువలన తీసుకోవటం నేర్చుకోండి. మంచిది. మిలనం అయితే అయిపోయింది కదా! అందరూ నవ్వుతూ, హాయిగా ఉన్నారు కదా! ఈ సమయంలో అయితే చాలా మంచి హర్షితముఖంతో హర్షితంగా ఉన్నారు. అందరూ సంతోషం అనే ఊయలలో ఊగుతున్నారు. ఇది మిలనమే అయ్యింది కదా! మిలనం అంటే ముఖం చూడటం మరియు చూపించటం. చూశారు కదా! పాత్ర కూడా లభించింది, వరదానం కూడా లభించింది. ఇక ఏమి మిగిలిపోయింది? టోలీ అయితే దాదీ దీదీల నుండి తీసుకుని తిన్నారు. వ్యక్తరూపంలో నిమిత్తం చేసేసిన తర్వాత అవ్యక్తుడిని వ్యక్తంగా ఎందుకు చేస్తున్నారు? దీదీ,దాదీలు కూడా బాబా సమానం కదా! దీదీ దాదీల నుండి టోలీ తీసుకునేటప్పుడు


Created by Universal Document Converter

ఏమని భావిస్తారు? బాప్‌దాదా టోలీ ఇస్తున్నారు అని అనుకుంటారు. ఒకవేళ దాదీ దీదీ ఇస్తున్నారు అనుకుంటుంటే అది కూడా పొరపాటు అవుతుంది. మంచిది. టోలీ గురించి కోరిక ఇప్పుడు కూడా ఉంది. టోలీ తింటే ముందు వస్తాం అనుకుంటారు. అయితే ఈరోజే అందరూ వరుసలో నిల్చుని టోలీ తినండి. మనస్సు అయితే ఎప్పుడూ నిండదు. మనస్సు నిండుతూనే ఉండాలి కానీ నిండిపోకూడదు. ఎంతోకొంత మిగిలి ఉండాలి. అప్పుడే స్మృతి చేస్తూ ఉంటారు మరియు నిండుతూ ఉంటుంది. నిండిపోతే నిండిపోయింది అనుకుంటారు. ఇప్పుడు తినండి, త్రాగండి మరియు మజా చేయండి. మంచిది.

సదా సహజయోగులు మరియు సహజ పురుషార్థులందరికీ, సదా సర్వుల కష్టాలను సహజం చేసేవారికి, బాబా సమానంగా మాస్టర్ సర్వ శక్తివంతులుగా ఉండేవారికి, సదా సంపన్నంగా సర్వ ఖజానాలతో స్వయంతో పాటు విశ్వసేవ చేసేవారికి, అటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరచింతన లేదా పరదర్శనం ద్వారా కలిగే నష్టాలు ...13-4-83

ఎగిరేకళలోకి తీసుకువెళ్ళేవారు, సంపూర్ణత అనే రంగులో రంగరించేవారు,సద్గురువు అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

శ్రేష్టాత్మలందరు సంగమయుగి వజ్ర సమాన శ్రేష్ట మేళాను జరుపుకునేటందుకు వచ్చారు. అంటే వజ్రతుల్య అమూల్య జీవితాన్ని నిరంతరం అనుభవం చేసుకునేటందుకు విశేష సాధనం యొక్క స్మృతి స్వరూపులుగా లేదా సమర్థ స్వరూపులుగా తిరిగి అయ్యేటందుకు తండ్రి నుండి, పరివారం నుండి లేదా వరదాన భూమి నుండి అనుభవాన్ని ప్రాప్తింప చేసుకునేటందుకు వచ్చారు. వజ్రతుల్య జీవితం జన్మతోనే ప్రాప్తించింది. కానీ వజ్రం సదా మెరుస్తూ ఉండాలి; ఏ రకమైన మురికి లేదా మచ్చ పడకూడదు దాని కొరకు మరలా మెరుగు పెట్టుకునేటందుకు వచ్చారు. దాని గురించే వస్తున్నారు కదా? కనుక బాప్‌దాదా తన వజ్రతుల్య పిల్లలను చూసి హర్షిస్తున్నారు కూడా మరియు పరిశీలిస్తున్నారు కూడా - ఇంత వరకు ఏ పిల్లలపై మురికి యొక్క ప్రభావం పడింది అని. సాంగత్యం యొక్క రంగులోకి రావటం వలన కొంతమందికి చిన్నదో, పెద్దదో మచ్చ పడుతుంది. దానికి ముఖ్య కారణం రెండు విషయాలు -

1. పరదర్శనం 2. పరచింతన. పరచింతనలో వ్యర్థ చింతన కూడా వస్తుంది. ఈ రెండు విషయాల సాంగత్యం యొక్క రంగు ద్వారా స్వచ్ఛమైన వజ్రంలో మచ్చ వస్తుంది. ఈ పరదర్శనం మరియు పరచింతనతో కూడిన విషయాలకు గుర్తుగా, కల్పపూర్వపు స్మృతిచిహ్నంగా రామాయణ కథ తయారయింది. గీతాజ్ఞానాన్ని మర్చిపోతారు. గీతాజ్ఞానం అనగా స్వచింతన చేయటం, స్వదర్శనచక్రధారిగా అవ్వటం. నష్టోమోహ స్మృతి స్వరూపంగా అవ్వటం. ఇలా గీతాజ్ఞానాన్ని మర్చిపోయి రామాయణ కథలను ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు. ఎవరైతే మర్యాద అనే రేఖ నుండి బయటకి వచ్చిన వారే సీత. సీతకు రెండు రూపాలను చూపించారు - 1. సదా రామునితో పాటు ఉండే సీత 2. శోకవాటికలో ఉండే సీత. సాంగత్యదోషంలోకి వచ్చి శోకవాటికలోని సీతగా

Created by Universal Document Converter